# రారండోయ్ వేడుక చూద్దాం



SOBITHA

సినిమా : అక్కినేని ఇంటా పెళ్లి పనులు జోరుగా సాగుతున్నాయి. మంగళ స్నానాలు, రాటా స్థాపన జరిగాయి. ఆ ఫోటోలు శోభిత తన ఇంస్టాగ్రామ్ అకౌంట్లో షేర్ చేసుకుంది.ఈ ఈవెంట్ కు మస్టర్డ్ ఎల్లో, మెరూన్ కాంబినేషన్లో సారీ ధరించిన శోభిత ట్రెడిషనల్ జువెలరీ తో డివైన్ వైబ్స్ ఇస్తోంది. ఈ పెళ్లి పూర్తిగా సంప్రదాయబద్ధమైన ఆచారాలతో సాగుతోంది అనడానికి ఈ ఫొటోలే రుజువుగా నిలుస్తున్నాయి. ఇక సోషల్ మీడియాలో వైరల్ అయిన ఈ ఫొటోలకు స్పందించిన నెటిజెన్లు.. డెస్టినేషన్ వెడ్డింగ్స్ కంటే కూడా ఇలా ట్రెడిషనల్ వెడ్డింగ్స్ బాగుంటాయి అని రెస్పాండ్ అవుతున్నారు.

## పుష్ప ఫీవర్..శ్రీవల్లి ఫైర్..

సినిమా : ప్రస్తుతం 'పుష్ప-2' మేనియా నెలకొంది. ఎప్పుడెప్పుడు బిగ్ స్క్రీన్స్‌లో మూవీ చూద్దామా అని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ జీనియస్ సుకుమార్ కాంబినేషన్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి విధ్వంసం క్రియేట్ చేస్తుందా అని ఆతృతగా చూస్తున్నారు. ఇక ఈ సినిమా ప్రమోషన్స్‌ను ప్రెస్టీజియస్‌గా నిర్వహిస్తున్నారు మేకర్స్. ముంబైలో గ్రాండ్ ప్రెస్ మీట్ ఈవెంట్ నిర్వహించారు. అల్లు అర్జున్, రష్మికతో పాటు చిత్ర నిర్మాతలు పాల్గొన్నారు. రష్మిక స్టేజీపై 'సూసేకి' హిందీ వర్షన్ సాంగ్ 'అంగారో' పాటకు తనదైన గ్రేస్‌తో డ్యాన్స్ చేసి అభిమానులు ఆకట్టుకుంది. బ్లాక్ శారీ వేర్‌లో రష్మిక స్టేజీపై నిజంగానే ఫైర్ పుట్టించిందని అభిమానులు అంటున్నారు.



## పుష్ప ప్రీరిలీజ్.. యూసఫ్ గూడ మైదానం ఓకే

సినిమా : ఎట్టకేలకు పుష్ప 2 ది రూల్ తెలుగు రాష్ట్రాల్లో మొదటి ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రంగం సిద్ధమవుతోంది. యూసఫ్ గూడ మైదానంలో చేసుకోవడానికి పర్మిషన్ రావడంతో శరవేగంగా పనులు జరుపుతున్నారు. ఆదివారం కావడంతో జనసందోహం భారీగా ఉండబోతున్న నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేయడంలో బిజీగా ఉన్నారు. ఫ్యాన్స్ కి కిక్ సెంటిమెంట్ మరొకటి ఉంది. అల వైకుంఠపురములో, పుష్ప 1 ది రైజ్ రెండు ఈవెంట్లు ఇదే యూసఫ్ గూడ గ్రౌండ్స్ లో జరిగాయి. ఒకటి ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొడితే మరొకటి అల్లు అర్జున్ కెరీర్ ని ప్యాన్ ఇండియా స్థాయిలో నిలబెట్టింది.

## ఇది ఎందుకో నచ్చలేదు

సినిమా : కీర్తి సురేష్ మహానటితో ఆమె ఉత్తమ నటిగా జాతీయ అవార్డు అందుకున్నారు. నాగ్ అశ్విన్ ప్రొడ్యూస్ చేసిన జాతి రత్నాలు సినిమాలో కూడా కీర్తి సురేష్ రోల్ చేసింది. ఆ తర్వాత మళ్లీ కల్కిలో కూడా తన వాయిస్ తో మెప్పించింది. కల్కి సినిమాలో బుజ్జికి డబ్బింగ్ చెప్పింది కీర్తి సురేష్. రీసెంట్ ఇంటర్వ్యూలో ఆమె కల్కిలో తనకు నాగ్ అశ్విన్ ఒక పాత్ర ఇచ్చారని కానీ అది ఎందుకో అంతగా నచ్చలేదు. ఆ విషయం తనకు చెప్పేద్దామని అనుకునే టైంలోనే బుజ్జికి డబ్బింగ్ చెప్పేయ్ అన్నారు. ఐతే అందుకు ఓకే చెప్పేసా. తాను ఇప్పటి వరకు చెప్పిన డబ్బింగ్ లో బుజ్జి పాత్ర కు చెప్పిన డబ్బింగ్ చాలా స్పెషల్ అని అన్నది కీర్తి సురేష్. కల్కికి పనిచేయడం చాలా సరదాగా అనిపించింది. అది ఒక మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్ అని అన్నది

KEERTHI



## 500 మిలియన్స్ వ్యూస్... 'మడతపెట్టి'

సినిమా : సూపర్ స్టార్ మహేష్ బాబు, శ్రీలీల నటించగా.. దర్శకుడు త్రివిక్రమ్ తెరకెక్కించిన "గుంటూరు కారం" రీజనల్ గా భారీ గ్రాసర్ గా నిలిచింది. అయితే ఈ సినిమాకి థమన్ సంగీతం అందించగా ఇందులో కుర్చీని మడతపెట్టి .. సెన్సేషనల్ హిట్. ఈ సాంగ్ మన సౌత్ లో చాలా రికార్డ్స్ సెట్ చేసింది. ఫుల్ వీడియో సాంగ్ అండ్ లిరికల్ గా కూడా భారీ రికార్డులు సెట్ చేసిన ఈ పాట ఇపుడు మరో మైండ్ బ్లాకింగ్ రికార్డు సెట్ చేసింది. లేటెస్ట్ గా 500 మిలియన్ వ్యూస్ అందుకొని మహేష్ ఖాతాలో హాఫ్ బిలియన్ వ్యూస్ ఉన్న సాంగ్ గా రికార్డు సెట్ చేసింది.

